# ప్రబ్బింగ్

## అబ్బూరి గౌరీలక్ష్మి

లంచ్‌లో కాంటీన్ నుంచి వస్తూ ఇంకా టైమ్ ఉండడంతో తోటలోకి నడిచాడు వాను. ఫైనలియర్ విద్యార్థి వాను. ఒక పొద దగ్గర కూర్చుని 'నాన్న దగ్గర్నుంచి మనీ ఆర్డర్ రావాల్సి ఉంది. గది అద్దె, మెస్ బిల్ కట్టాలి.' ఆలోచిస్తున్న వానుకి పొద లోపల ఏవో కాగితాలలా కనబడడంతో బైటికి లాగాడు. అవి కొన్ని వార పత్రికల్లోని ప్రేమ కథల కటింగ్స్. ఎవరో జాగ్రత్తగా పిన్ వేసి పుస్తకం లాగా తయారు చేశారు. పది పేజీ లున్నాయి. వాటిలో నాలుగు కథ లున్నాయి. వాటి బొమ్మలు ఉద్రేకపరచేలాగా ఉన్నాయి. ఎవరో దాచుకుని ఉంటారు. వీటిని ఇంటికి ఎలా తీసుకుపోవాలి? జేబులో ఉన్న కవరు తీసి అందులో పెట్టి క్లాసికి నడిచాడు.

రాత్రి తొందరగా మెస్ కెళ్లొచ్చి తలుపులు వేసి మంచంపై వాలి ఆ పుస్తకం తీశాడు. మొదటి కథ చదివాడు. ఒళ్లు వేడెక్కింది. మొదటి రాత్రి కథ అది. బొమ్మ చూశాడు. అమ్మాయి మెడ వంపులో తలదాచుకున్న అబ్బాయి. కన్నులరమోడ్పు లయ్యాయి. ఒక వింత పులకింత కలిగింది.

రెండో కథకి బొమ్మ స్నానాల గది నుంచి



విశాలకి.

ఈవిడ వంటరిగా ఎలా ఉంటుంది? భర్తలు అలా కాంప్‌లకి తిరుగుతూ ఉంటే భార్యలకి తీవ్రమయిన అసంతృప్తి ఉంటుందట. హఠాత్తుగా ఒక ఆలోచన వాను ఒళ్లు జలదరింపచేసింది.

ఆమె! ఆమెకు తన మీద ప్రేమ ఉందేమో! ఆమె తనని చూసినప్పు డల్లా చిరునవ్వు నవ్వుతుంది. ఆ నవ్వు వెనకాల వేరే అర్థం ఉందేమో! త నర్థం చేసుకోకపోవడం వల్ల ఆమె బాధపడుతూ ఉందేమో! ఆమె పెర్సనాలిటీ ఎంత బావుంటుంది! పెళ్లి కాలేదన్నా నమ్మొచ్చు. అస లామె నాకు స్వీట్స్ వంపడంలో అంతరార్థం ఏమన్నా ఉందేమో! ఎప్పుడూ ఎక్కువ మాట్లాడపోవడానికి కారణం ఇదేనేమో! ఇలాంటి కథలు త నెన్ని చదవలేదు?

ఆ రోజు కాలేజీలో విశాల గురించే ఆలోచించాడు. తను వస్తున్న సువర్ణావకాశాన్ని వినియోగించుకోవట్లేదేమో అన్న భావం బలపడింది. "అమ్మ గారు రమ్మంటున్నారు." భోజనం చేసి వచ్చి రాత్రి ఎనిమిది గంటలకి గది తాళం తీస్తున్న వాసుని వంటావిడ పిల్చింది. వాను గుండె తన ఊహాలు కరక్టే. మె ఝల్లుమంటే కాళ్లు వణికాయి.

"కూర్చోండి" అంది విశాల సోఫా చూపెడుతూ - "ఏం లేదు. ఒక గంట కూర్చోగలరా? మీ రేమన్నా చదువుకోవాలా?"

"సర్వాలే దండీ. కూర్చుంటాను." బెరుకుగా అన్నాడు. వాసు గుండె టకటకా కొట్టుకుంటూంది. కళ్లు టీ.వీ. చూస్తున్నాయి. 'ఎందుకు గంట కూర్చోవాలి? ఏం పని' ఆలోచనలు.

"వస్తానమ్మా. ఓ గంటలో వచ్చేస్తాను." వంటావిడ చెప్పి వెళ్లిపోయింది. 'ఆమె అలా చెప్పడం తన కేమన్నా సూచనా?'

"రామకృష్ణ గారు లేరాండీ?" అడిగాడు వాసు ఆలోచన లాపి.

"మద్రాసు వెళ్లారు. ఎల్లుండి వస్తారు." కుర్చీలో కూర్చుంటూ అంది.

ఓరగా చూశాడు. తెల్లపువ్వుల చీర, తెల్ల జాకెట్టు. మళ్లీ గుండె జల్లుమంది.

"ఊరి నుం చేమన్నా ఉత్తరం వచ్చిందా?" తనే అంది.

తల ఊపాడు. ఆమె మొహంలోకి మళ్లీ మళ్లీ చూశాడు. వాసు అలా చూడడంతో విశాల ఇబ్బందిగా నవ్వింది. ఎంత అందంగా నవ్వుతోంది. ఈ నవ్వు కర్థం అదేనేమో! ఆమె లేచి బాల్కనీలోకి వెళ్లింది. ఆమె తలలో మల్లెపూలు. వాసు గుండె ఒక్కసారి లయ తప్పి తిరిగి కొట్టుకోవడం ప్రారంభించింది. ఆ పూలకి సూచన 'అది' కాదూ!

అప్పుడే పావు గంట వ్యర్థం అయ్యింది. తను ఆలస్యం చేస్తే వంటావిడ వచ్చేస్తుందేమో! విశాల తలలో పూలు చూపించడానికే బాల్కనీలో కెళ్లిందేమో! తను మూర్ఖుడిలా ఎదురుగా ఉన్న సువర్ణావకాశాన్ని వదులుకుంటున్నాడేమో!

వాసుని ఆలోచనలు ఉక్కిరి బిక్కిరి

# రంగమణి

చేస్తున్నాయి. 'ఇంకొక్క సిగ్నల్ చూసి ప్రొసీడ్ అయిపోతాను. చొక్కా చేతులు పైకి తోసుకుంటూ అనుకున్నాడు. ఆమె ఏవో సర్దుతూ ఇ ల్లంతా తిరుగుతోంది.

టైమ్ ఎనిమిదిన్న రయ్యింది. "వాసు గారూ! తినడాని కేమీ లేవు. కొంచెం పాలు తీసుకొస్తాను." విశాల వంట గదిలోకి కెళ్లింది. వాసు మనసు 'యురేకా' అంటూ ఈల వేసింది. ఆఖరి సిగ్నల్ అందింది. త నింక వెనకడుగు వెయ్యకూడదు. దృఢనిశ్చయంతో ఆమె వెనకే వంట గదిలోకి నడిచాడు. ఆమె అటు తిరిగి పాలల్లో చక్కెర వేసి చెంచాతో కలుపుతోంది.

వెనక నించి రెండు చేతుల్తో ఆమెను చుట్టాడు వాసు. ఆమె ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది. వాసు మొహంలో వింత భావాలు. ఆమె మొహం చూసిన వాసు చటుక్కున ఆమెను వదలి ఒ క్కడుగు వెనక్కి వేశాడు. విశాల కళ్లు పెద్దవి చేసుకుని నమ్మలేని ఆశ్చర్యంతో, అంతకుమించి అవమానంతో స్థాణువులా నిలబడిపోయింది. ఆమె కళ్లలోకి చూడలేక వాసు తలవంచుకున్నాడు. పది సెకన్ల తర్వాత మెల్లగా బైటికి నడవబోయాడు.

"ఆగు!" ఆజ్ఞాపిస్తున్నట్టుగా విశాల అన్నమాట విని ఆగిపోయాడు. పె ళ్లయిన వాళ్ల పోజ్‌లు ఇలాగే ఉంటాయి. వెనక నించి హత్తుకుంటుందేమో! త నెన్ని కథలు చదవట్లేదు! మళ్లీ జారిపోతున్న గుండెను చిక్కబట్టుకుంటూ ఆలోచనలు.

"కూర్చో" అంటూ హాల్లోకి నడిచింది తాను కూడా. కూర్చున్నాడు వాసు. ఏమంటుంది? తిడుతుందా? తలెత్తడానికి ధైర్యం చాలట్లేదు వాసుకి.

"ఓ గంట వచ్చి కూర్చో అనగానే ఇంత నీచంగా ఆలోచిస్తావా! నీ దృష్టిలో ఆడదంటే ఇంతేనా? మీ కుటుంబంలో ఆడవాళ్లు ఇరుగు పొరుగులతో ఇలాగే ప్రవర్తిస్తున్నారా? నీ అక్క నిలాగే ఇంకొకడు చేస్తే నీ కెలా ఉంటుంది?" వాసు తలపై నిప్పుల వాన కురుస్తున్నట్లుంది. ఒక్కసారి అక్కడి నుండి మాయమైపోతే బావుండు ననిపించింది.

"ను వ్విలాంటి మానసిక స్థితిలో ఉన్నందుకు నే నెక్కువ ఆశ్చర్యపడడంలేదు. అసలు నేను నిన్ను పిలిపించిన కారణమే అది."

అంత అవమానం మధ్యలో మళ్లీ ఆశ్చర్యం కలిగింది వాసుకి. ఏమంటుం దీవిడ?

"నీ క్లాస్‌మేట్ లత మా బంధువు లమ్మాయి. ను వ్వెప్పుడూ క్లాస్ ఫస్ట్ వస్తావని చెప్పేది. కానీ ఈ మధ్య నువ్వు సరిగా చదవడంలే దనీ, రౌడీ మూకలో చేరి అమ్మాయిల వంక చూస్తూ ఉంటున్నావని మొన్న కలిసినప్పుడు చెప్పింది. అప్పటి నుంచే నిన్ను పరిశీలిస్తున్నాను. రోజూ పుస్తకాలు అద్దెకు తెచ్చుకోవడం చూశాను. గదికి పూర్వంలా కాకుండా ఆలస్యంగా వస్తున్నావ్. నీ చేతిలో ఎప్పుడూ వీక్లీనే ఉంటున్నది రాత్రి పది గంటలకూ కూడా. నిజం చెప్పు! నే నంటున్నవన్నీ నిజమా, కాదా!"

ఒక్కసారి భూమిలో కల్సిపోతే! ఉన్న పళంగా చచ్చిపోతే! ఇంత అవమానం ఎప్పుడూ పొంది ఉండలేదు వాసు.

"ఆ శృంగార కథలన్నీ చదివి అదే జీవితం అనుకోకు. రాసేవాళ్లు ఒ కందుకు రాస్తే వేసే వాళ్లు మరొకందుకు వేస్తారు. ఆ కథలు వికృత మనస్కులు రాస్తారో, పరిపక్వమనస్కులు రాస్తారో ఆ భగవంతుడికే తెలియాలి.

"పశుపక్ష్యాదులకీ, మనకీ ఉంది సెక్స్! వాటికి లేనిదీ మనకున్నదీ ఒక్కటే - విచక్షణ జ్ఞానం!

"దానితో ఆలోచించు. అలాంటి శక్తి లేనప్పుడు చదవకు. నీకు ప్రస్తుతం అవసరమైన చదువు చదువుకో. అన్ని అనుభవాలూ ఇప్పుడే పొందాలనుకోకు. బోలెడు జీవితం ముందుంది. అడ్డదారిన ఆనందం వెతుక్కోకు. తన తల్లీ, చెల్లీ కాని ఆడా ళ్లందరూ తన ఊహల ప్రియురాళ్లే అనుకునే నగటు మానవుడి నీచ సంస్కృతి అలవరచుకోకు. నే నింతగా నీకు చెప్పడానికి కారణం మా అబ్బాయి కూడా నీలాగే తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నాడు. నా దృష్టిలో మీ రిద్దరూ ఒక్కటే."

వాసు వంచిన తల ఎత్తలేదు.

"వాసూ! ఒక్క మా టడుగుతాను జవాబు చెప్పు. నీకు కాబోయే భార్య నీలాగే వెర్రి మొర్రి ఆలోచనలు చేస్తూ తన చుట్టూ ఉన్న ఎవరో ఒక మగాడితో అనుభవం కోసం అర్రులు చాచడం నీకు బాగుంటుందా?"

తల అడ్డంగా ఊపాడు పశ్చాత్తాపంతో వాసు. గొంతు పెగలట్లేదు. ఆమె తన మొహం మీద ఉమ్మి వెయ్యకుండా మాట్లాడుతూందంటే అది ఆమె గొప్పతనమే తప్ప మరొకటి కా దనిపిస్తోంది వాసుకి.

"ఈ ఒక్క సూత్రం గుర్తుంచుకున్నంత కాలం నువ్వు జీవితంలో రాజమార్గంలో నడవగలుగుతావ్, వెళ్లిరా" అంది విశాల నిట్టూరిస్తూ.

"థాంక్యూ మేడమ్!" అనబోయి గొంతు దుఃఖంతో మూసుకుపోగా నిశ్శబ్దంగా బైటికి నడిచాడు వాసు.